



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి : 04 సంచిక : 501 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 22-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/




# పాలమూరుపై పగబట్టిన కేసీఆర్

-నారాయణపేట రూరల్, ధన్వాడ పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభ శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

-ఇక్కడ పంటలు పండటం.. ప్రజల కన్నీళ్లు తుడవటం ఆయనకు ఇష్టం లేదు

-ఏ పని చేపట్టినా అడ్డంపడుతున్నాడు..

ఇందుకేనా పాలమూరు ఎంపీని చేసింది

-అప్పుడు పోతిరెడ్డిపాడుకు, ఇప్పుడు రాయలసీమకు సహకరించి జిల్లాకు అన్యాయం

-ఈ ప్రాంత బిడ్డగా సంపూర్ణ విశ్వాసం ఉంచండి..

భూసేకరణకు సహకరించండి

-రూ.10 లక్షలు కాకపోతే రూ.20 లక్షలు పరిహారం ఇచ్చి మీ బిడ్డగా అండనిస్తా

-పదేళ్లలో పీఆర్ఎల్ఐ పూర్తి చేయలేదు..

పగతో పేట- కొడంగల్ లిఫ్టును చేపట్ట లేదు

-వేల కోట్ల నిధులు ఇచ్చి.. ఉమ్మడి పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది

-నారాయణపేట ప్రజాపాలన ప్రగతి సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



# ఎల్ఆర్ఎస్‌కు గ్రీన్ సిగ్నల్..

-2020లో జారీ చేసిన ఉత్తర్వులకు సవరణ

-మార్చి 31లోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ

-జిల్లా వ్యాప్తంగా వేలాది మందికి లబ్ధి

-హర్షం వ్యక్తం చేస్తున్న రియల్టర్లు

-అనుమతిలేని లే అవుట్ల కథ కంచికే..!

మంచిర్యాల, ఫిబ్రవరి 21: అనధి కారులే అవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ హామీని ఎట్టకేలకు నిలబె ట్టుకుంది. పూర్తిగా కొత్త వెంచర్లకు కాకపోయినా, 2020 చట్టం ప్రకారం నిబంధనలను అనుసరించి ఏర్పాటు చేసిన వెంచర్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చే సేందుకు అనుమతి ఇచ్చింది.

# యూరియా కోసం బారులు



-మల్లాపూర్‌లో యూరియా కొరకు కేంద్రం వద్ద బారులు తీరిన రైతులు

తిమ్మాపూర్/మానకొండూర్/శంకరపట్నం/చిగురుమామిడి/, ఫిబ్రవరి 21: జిల్లాలోని పలు మండలాల్లో యూరియా కొరత రోజురోజుకీ తీవ్రంగా మారుతోంది. వారం రోజులుగా మండలంలోని నుస్తులాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లోని కేంద్రాల్లో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు.

# మొదటి విడతలో 72,045 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

-సీఎం సభకు తరలివెళు తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- ముఖ్యమంత్రి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



మక్తల్/మరికల్/మాగనూరు/కృష్ణ/ఊట్కూర్, ఫిబ్రవరి 21 : నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రారంభానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శు క్రవారం భారీగా తరలివెళ్లారు.




# 'కోడ్' మారడంతో నిలిచిన రుణమాఫీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా తెలంగాణలో ఆంధ్రప్రదేశ గ్రామీణ వికాస బ్యాంకు(ఏపీజీవీబీ)లు కొనసాగాయి. అయితే ఇటీవల ఒక రాష్ట్రంలో ఒకే పేరుతో గ్రామీణ బ్యాంకులు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ గ్రామీణ వికాస బ్యాంకులను ఈ ఏడాది జనవరి 1న తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న నీటిని అడ్డుకోవాలి

-ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంటలు ఎండిపోయే ప్రమాదం

-ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



# మహాశివరాత్రి జాతరకు భారీ బందోబస్తు: ఎస్పీ

-మేళ్లచెర్వు జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ సనప్రీత సింగ్

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 21 :మహాశివరాత్రి జాతరకు 600మంది పోలీస్ సిబ్బందితో భారీబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ సనప్రీతసింగ్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు.



అక్షర విజేత
22 శనివారం ఫిబ్రవరి 2025

# పాలమూరుపై పగబట్టిన కేసీఆర్

**-నారాయణపేట రూరల్, ధన్వాడ పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభ శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**-ఇక్కడ పంటలు పండటం.. ప్రజల కన్నీళ్లు తుడవటం ఆయనకు ఇష్టం లేదు**

**-ఏ పని చేపట్టినా అడ్డంపడుతున్నాడు.. ఇందుకేనా పాలమూరు ఎంపీని చేసింది**

**-అప్పుడు పోతిరెడ్డిపాడుకు, ఇప్పుడు రాయలసీమకు సహకరించి జిల్లాకు అన్యాయం**

**-ఈ ప్రాంత బిడ్డగా సంపూర్ణ విశ్వాసం ఉంచండి.. భూసేకరణకు సహకరించండి**

**-రూ.10 లక్షలు కాకపోతే రూ.20 లక్షలు పరిహారం ఇచ్చి మీ బిడ్డగా అండనిస్తా**

**-పదేళ్లలో పీఆర్ఎల్ఐ పూర్తి చేయలేదు.. పగతో పేట-కొడంగల్ లిఫ్టును చేపట్ట లేదు**

**-వేల కోట్ల నిధులు ఇచ్చి.. ఉమ్మడి పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది**

**-నారాయణపేట ప్రజాపాలన ప్రగతి సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి**




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 : 'నీటితో నాగరికత.. నీటితో పసిడి పంటలు.. నీటితోనే అభివృద్ధి.. సమీపంలో కృష్ణానది పారుతున్నా.. 811 టీఎంసీలు వెళ్లిపోతున్నా.. ఈ ప్రాంతానికి నీళ్లివ్వాలని అనిపించలేదు. ఉమ్మడి రాష్ట్రంలో చాలామంది ముఖ్యమంత్రులు అయ్యారు. పాలమూరు పేరు చెప్పుకుని మార్కెటింగ్ చేసి, పబ్బం గడుపుకున్నారు. 2009లో కరీంనగర్ నుంచి పారిపోయి వచ్చిన కేసీఆర్‌ను తెలంగాణ వస్తే, పాలమూరును దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానంటే నమ్మి ఆశీర్వదించాం.. ఎంపీని చేశాం.. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ పాలమూరును అభివృద్ధి చేయకపోగా.. పగబట్టారు" అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లాలో శుక్రవారం పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ, మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట మండలం అప్పక్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి సభలో మాట్లాడారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేయలేదన్నారు. జూరాల నుంచి తీసుకోవాల్సిన ప్రాజెక్టును శ్రీశైలం నుంచి రీడిజైన్ పేరుతో చేపట్టి, అంచనాలను రూ.55 వేల కోట్లకు పెంచి, కమీషన్లు దొబ్బారని విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే.. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం కుప్పకూలిందన్నారు. శ్రీశైలం నుంచి చేపట్టిన పీఆర్ఎల్ఐ పూర్తి కాలేదని, ఇప్పుడు అదే శాపంగా, పాపంగా మారిందన్నారు. 2004 తర్వాత పోతిరెడ్డిపాడుకు సహకరించి.. పదేళ్లలో రాయలసీమ ఎత్తిపోతలకు సహకరించారన్నారు. అది పూర్తయితే నెల రోజుల్లో 300 టీఎంసీల నీటిని ఏపీ తీసుకుని పోతుందని, పాలమూరును ఎడారి చేయడమే కేసీఆర్ లక్ష్యంగా పని చేశారని అన్నారు. ఇప్పుడు ప్రాజెక్టులు కడతామంటే, పరిశ్రమలు పెడతామంటే అడ్డుపడుతున్నారన్నారు. లగచర్లలో పరిశ్రమలు పెట్టొద్దంటా?.. ఉపాధి, ఉద్యోగాలు రావొద్దనే చందంగా బీఆర్ఎస్ వైఖరి తయారైందని విమర్శించారు. 2014లో రూ. 1,500 కోట్లతో వెనుకబాటులో ఉన్న నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జీవో తెస్తే.. తనపై కోపంతో పదేళ్లు పట్టించుకోలేదన్నారు. తాను వచ్చిన తర్వాత ఆ జీవో దుమ్ము దులిపి, ఇప్పుడు టెండర్లు పిలిచి పనులు చేపడితే మళ్లీ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా తనపై సంపూర్ణ విశ్వాసం ఉంచాలని, భూసేకరణకు సహకరించాలని కోరారు. పరిహారం రూ.10 లక్షలు కాకపోతే రూ.20 లక్షలు ఇస్తానని, నిధులు ఇచ్చే స్థాయిలో 70 ఏళ్ల తర్వాత ఈ పాలమూరు బిడ్డనే ఉన్నారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌ను కూడా పూర్తిచేసే బాధ్యత తనదేనని, నష్ట పరిహారం సంపూర్ణంగా అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసి ఉంటే.. ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదని అన్నారు.

**పదేళ్ల కంటే పదిరెట్ల అభివృద్ధి: మంత్రి జూపల్లి కృష్ణారావు**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి.. 14 నెలలవుతోందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. చెప్పిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరం చేసేందుకు మూసీ ప్రక్షాళన చేస్తున్నామన్నారు. పదేళ్లలో గొప్పలు చెప్పుకున్న నాయకుల కంటే పది రెట్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పులు చేసి.. రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టారన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కేసీఆర్ అంటున్నారని, కానీ బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోవడం వల్లనే.. అసెంబ్లీలో ఓటమి చెంది, పార్లమెంటులో ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు. ఈ టర్మ్‌లో నాలుగేళ్ల సమయం ఉందని, ఆ తర్వాత మరో అయిదేళ్ల సమయంలో తెలంగాణ అభివృద్ధి చెందుతున్నారు. మళ్లీ అధికారంలోకి రావడం బీఆర్ఎస్ కల అని అన్నారు. పదేళ్ల పాలనపై, ప్రజా పాలనపై ఏ వేదిక ద్వారానైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

**వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదు: మంత్రి దామోదర రాజనర్సింహ**

ప్రతీ మాటను నిలబెట్టుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రభుత్వం 14 నెలల సమయంలో ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు ఇస్తున్నామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెసదేనని అన్నారు. 1931లో కుల గణన జరిగితే.. దేశంలో 2004-2005లో కుల గణన చేసింది కాంగ్రెస్సేనని తెలిపారు. కులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి మళ్లీ ఇప్పుడు కులగణన చేశామన్నారు. 40 ఏళ్ల ఆకాంక్ష అయిన వర్గీకరణ చేశామన్నారు. సమాజంలో సమానత్వం కోసం హక్కులు కల్పించాలని అంబేద్కర్ చెప్పార, ఈ వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. 59 కులాలు.. తెలంగాణలో 52 లక్షల పైచిలుకు జనాభా వాటా కోసం సుప్రీం తీర్పు ఇస్తే.. గంటలోపు సీఎం అసెంబ్లీతో ప్రకటించారన్నారు. సీఎం ఆరు నెలల్లో సబ్ కమిటీ నియమించి.. ఆ సిఫారుసుల ద్వారా వన్‌మెన్ కమిషన్, దాని ద్వారా ఏ, బీ, సీ, డీ కాదు.. ఏ, బీ, సీ వర్గీకరణ తీర్మానం చేశామన్నారు. మాదిగలకు 9.7 శాతం ఈ ప్రభుత్వం రిజర్వేషన్ ఇవ్వబోతుందని అన్నారు.

**ఏడాదిలోనే రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు : పర్ణికారెడ్డి**

నారాయణపేట, టౌన్: 'మీ ఆడబిడ్డగా ఆదరించారు. పదేళ్లు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క. ఏడాదిలోనే రూ.వెయ్యి కోట్లతో ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసుకోవడం అభివృద్ధికి తొలిమెట్టు. రాబోయే రోజుల్లో నారాయణపేట నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం' అని అన్నారు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి. రాష్ట్రంలోనే మహిళా సమాఖ్య తొలి మహిళా పెట్రోల్ బంక్‌ను నారాయణపేటలో ప్రారంభించుకున్నామన్నారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలిరావడం, అందులో మహిళలు అధికంగా ఉండటం సంతోషకరమన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి ఇదివరకు మనోడు ఉంటే ఇచ్చేవారని, చెక్కు వచ్చినా చించేసే సంస్కృతి ఉండేదని, ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ఇచ్చారని, కొండాపూర్, కోయిలకొండ మండలం గణపతిరాజ్ చెరువులు నింపితే సాగునీరు అందుతుందన్నారు. నారాయణపేటకు మన్యంకొండ నుంచి మిషన్ భగీరథ నీరు వస్తుందని, ఎక్కడైనా లీకేజీ అయితే నీరు రావడం కష్టంగా మారుతుందన్నారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు మంచినీటి వసతి ప్రత్యాయంగాకల్పించాలని కోరారు. సొంత ఊరు ధన్వాడలో డిగ్రీ కాలేజీకి సొంత భవనం, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, నారాయణపేట మునిసిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మరికల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధన్వాడలో రోడ్ డివైడ్, మార్కెట్ యార్డు అప్‌గ్రేడ్‌లు ప్రాసెసలో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో పేట నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు.

**వైద్య వృత్తి.. ఒక భావోద్వేగం**

మహబూబ్‌నగర్, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మారుమూల ప్రాంతమైన నారాయణపేట జిల్లాలో మెడికల్, పారామెడికల్, నర్సింగ్ కాలేజీలు రావడం వల్ల ఇతర జిల్లాలు, రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి అవకాశం వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో 8 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చి, ఎన్ఎంసీ అనుమతులు లేక వాయిదాలు పడుతున్న సందర్భంలో కార్యదర్శి క్రిస్టినా, మంత్రి దామోదర కలిసి.. అనుమతులు సాధించారన్నారు. తాము సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు రూ.వందల కోట్లు కేటాయించేందుకు సిద్ధమని తెలిపిన సీఎం.. విద్యార్థులు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించి.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ చెప్పినట్లు రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధికి సూచిక కాదని, పేదల సంక్షేమం, విద్య చేరినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని అన్నారు. నారాయణపేట మెడికల్ కాలేజీకి.. 50 సంవత్సరాలు ఈ ప్రాంతానికి సేవలు అందించిన చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టడాన్ని పరిశీలించాలని సీఎసకు ఆదేశాలు జీరీ చేశారు. మిడిల్ ఈస్ట్ కంట్రీసలో పారామెడికల్, నర్సింగ్ స్టాఫ్‌కు డిమాండ్ ఉందని, భవిష్యత్‌లో అక్కడ ఉన్న అవకాశాలను పరిశీలించి.. ప్రభుత్వమే వారికి కేరీర్ భరోసా కల్పిస్తుందని తెలిపారు. వైద్య వృత్తి ఉద్వేగం మాత్రమే కాదని, భావోద్వేగమని అన్నారు. డాక్టర్ స్టూడెంట్ పర్ణికారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారని, అందరి కష్టాలు తెలిసిన నాయకురాలిగా ఆమె ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. మళ్లీ వచ్చే సంవత్సరం ఏ పని పెట్టుకోకుండా విద్యార్థులను కలవడానికి వస్తానని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని ఇక్కడికే తరలించేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. వైద్య విద్య అనేది కల అని.. దాన్ని నెరవేర్చుకునే దిశలో క్రమశిక్షణ, కమిట్‌మెంట్, డెడికేషన్‌తో పని చేయాలని కోరారు. సామాన్యుడు దేవుడని డాక్టర్‌ను నమ్ముతాడు కాబట్టి, వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు ఉండాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్రమోదీ మంజూరు ఇచ్చారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద పిల్లలకు ఈ అవకాశం వచ్చిందని, చదువు పూర్తయిన తర్వాత కూడా పట్టణాలకు వెళ్లకుండా మారుమూల ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

# మొదటి విడతలో 72,045 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

**-సీఎం సభకు తరలివెళుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు**

**- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**- ముఖ్యమంత్రి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు**

మక్తల్/మరికల్/మాగనూరు/కృష్ణ/ఊట్కూర్, ఫిబ్రవరి 21 : నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రారంభానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడత లో 72,045 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామ న్నారు. ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన ప్రతీ లబ్ధిదా రుడికి రూ.ఐదు లక్షలతో ఇళ్లు నిర్మిస్తామన్నారు. అంతేకాకుండా ఏడాది పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, నాయకులు సంగంబండ బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ట సురేష్‌కుమార్ గుప్తా, చంద్రకాంత్‌గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంత్‌రెడ్డి, కావలి తాయప్ప, ఆనంద్‌గౌడ్, మ్యాదరి శ్రీనివాసులు, కోళ్ల వెంకటేష్, వేణుగౌడ్, భాస్కర్,



నాగేష్‌గౌడ్, కావలి ఆంజనేయులు, అనిల్‌కుమార్, బిల్డర్ తాయప్ప, మాద్యరి శ్రీనివాసులు ఉన్నారు.అదేవిధంగా, మరికల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు సూర్యచంద్ర ఫౌండేషన్ అ??ధినేత సూర్యమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 500 బైక్ ర్యాలీలతో తరలివెళ్లారు. మాగనూరు మండలంలోని వివిధ గ్రామాలు, కృష్ణ, ఊట్కూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పెద్దఎత్తున వాహనాల్లో సీఎం సభకు తరలివెళ్లారు.

## మహాశివరాత్రి జాతరకు భారీ బందోబస్తు: ఎస్పీ

**-మేళ్లచెర్వు జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ సనప్రీత సింగ్**

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 21 :మహాశివరాత్రి జాతరకు 600మంది పోలీస్ సిబ్బందితో భారీబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ సనప్రీతసింగ్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ నెల 26 నుంచి నిర్వహించే జాతర ఏర్పాట్లను పరిశీలించారు. 65 సీసీకెమెరాలతో 24 గంటలు నిరంతరాయంగా జాతరను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆలయ భద్రతకు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామన్నారు. జాతర పరిసర ప్రాం తాలు, ప్రభలు నిర్వహించే స్థలం, ఎద్దుల పందేల కోర్టును ఆయన సందర్శించారు. ఆలయంలో క్యూలైన్ల ఏర్పాట్లను పరిశీలించి వృద్ధులకు, గర్భిణులకు ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో కోదాడ సీఐ రజితారెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇనస్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐ పరమేష్, ఆలయ కమిటీ చైర్మన శాగంరెడ్డి శంభిరెడ్డి, ఈవో కొండారెడ్డి, ఆలయ అర్చకులు ధనుంజయశర్మ, కొంకపాక సాయికుమార్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న నీటిని అడ్డుకోవాలి

**-ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంటలు ఎండిపోయే ప్రమాదం**

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి**

యాదాద్రి, ఫిబ్రవరి21: నాగార్జునసాగ ర్ రిజర్వాయర్‌లో డెడ్‌స్టోరే జీ ఉన్నప్పటికీ ఏపీ ప్రాంతానికి కుడి కాల్వ ద్వారా నీటిని తరలించుకుపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆరోపించారు. శు క్రవారం భువనగిరిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ముందస్తు ఆలోచనతో పక్క రాష్ట్రాలను ఒప్పించి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంకోసం కృషి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ ప్రజ ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను వినియోగించుకోవడంలేదని, సాగర్‌లో 132 టీఎంసీలు ఉంటేనే కుడి కాల్వకు నీరు అందించాలని, డెడ్‌స్టోరేజీ 50 టీ ఎంసీలు ఉండగా నీటిని తరలించుకుపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆంధ్రాకు తరలించుకుపోతోన్న నీటిని అడ్డుకోకుండా చంద్రబాబుకు గురుదక్షిణగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కృష్ణా పరివాహక ప్రాంతానికి సంపూర్ణంగా నీటిని వినియోగించుకోకుండానే ఆంధ్రాకు నీటిని తరలిస్తుండగా... ఈ ప్రాంత మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాత్రం నీళ్లు నములుతున్నారని విమర్శించారు. ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే మంత్రులుగా మీకు బాధ్యత లేదా? అప్పగించిన శాఖకు న్యాయం చేయాలి కదా? అని ఆమె ప్రశ్నించారు. గోదావరి జలా లు బస్వాపూర్ వరకు వచ్చాయని, 11.39టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన బస్వాపూర్ రిజర్వాయర్‌ను నింపుకునే సోయి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేసేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు కంచర్ల రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'కోడ్' మారడంతో నిలిచిన రుణమాఫీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా తెలంగాణలో ఆంధ్రప్రదేశ గ్రామీణ వికాస బ్యాంకు(ఏపీజీవీబీ)లు కొనసాగాయి. అయితే ఇటీవల ఒక రాష్ట్రంలో ఒకే పేరుతో గ్రామీణ బ్యాంకులు ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ గ్రామీణ వికాస బ్యాంకులను ఈ ఏడాది జనవరి 1న తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏపీజీవీబీ బ్రాంచ లన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులుగా మారిపోయాయి. ఈ క్రమ ంలో బ్యాంక్ ఇండియన ఫైనాన్సియల్ సిస్టమ్(ఐఎఫఎస్) కోడ్ మారడంతో రైతులకు రుణమాఫీ నిధులు జమకావడం లేదు.ఏపీజీవీబీని తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్చడం మంచిదే అయినప్పటికీ పేరు మార్పుతో ఎదురవుతున్న ఇబ్బందులతో వినియోగదారులు సతమతమవుతున్నారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నాలుగో విడత రుణమాఫీ టీజీబీలో ఖాతాలు కలిగిన రైతులకు నిధులు జమకాక ఇబ్బంది పడుతున్నారు. తమ ఖాతాలో రుణమాఫీ నిధులు జమయ్యాయో లేదో అని తెలుసుకోవడానికి రైతులు రోజూ గ్రామీణ బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోంది.

**విడతల వారీగా రుణ మాఫీ**

రాష్ట్ర ప్రభుత్వం మొదట రూ.లక్ష, రెండో విడత రూ.1.50లక్షలు, మూడో విడత రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసింది. రేషనకార్డులు లేని వారికి, పేర్లు, ఆధార్ నంబర్లు, ఖాతా నంబర్లు తప్పుపడిన వారికి రుణమాఫీ కాలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులతో రుణమాఫీ కాని రైతులు వివరాలు తీసుకుని, వారితో కలిసి ఫొటోలు దిగి 2024 నవంబరులో యాప్‌లో అప్‌లోడ్ చేశారు. తప్పులు సవరించారు. ఇదే సమయంలో గత నవంబరు 29న రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల లోపు రైతులకు రుణమాఫీ ప్రకటించింది.

## యూరియా కోసం బారులు

**-మల్లాపూర్‌లో యూరియా కొరకు కేంద్రం వద్ద బారులు తీరిన రైతులు**

తిమ్మాపూర్/మానకొండూర్/శంకరపట్నం/చిగురుమామిడి/, ఫిబ్రవరి 21: జిల్లాలోని పలు మండలాల్లో యూరియా కొరత రోజురోజుకీ తీవ్రంగా మారుతోంది. వారం రోజులుగా మండలంలోని నుస్తులాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లోని కేంద్రాల్లో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ సొసైటీకి 330యూరియా బస్తాల లోడ్ రావడంతో ఒక్కసారిగా రైతులు ఎగబడ్డారు. లోడు వచ్చిన గంట లోపే బస్తాలు అయిపోవడంతో మిగితా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శంకరపట్నం మండలం లింగాపూర్, కన్నాపూర్ గ్రామాలకు వచ్చిన యూరియా వెంటవెంటనే అయిపోయింది. మానకొండూర్, దేవంపల్లి సహకార సంఘాలలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించాలని లేని పక్షంలో మండల కేంద్రంలో అందోళనలు న్విహిస్తామని చిగురుమామిడిలో రైతులు హెచ్చరించారు.

## ఎల్ఆర్ఎస్‌కు గ్రీన్ సిగ్నల్...

**-2020లో జారీ చేసిన ఉత్తర్వులకు సవరణ**

**-మార్చి 31లోగా చెలిస్తే 25 శాతం రాయితీ**

**-జిల్లా వ్యాప్తంగా వేలాది మందికి లబ్ధి**

**-హర్షం వ్యక్తం చేస్తున్న రియల్టర్లు**

**-అనుమతిలేని లే అవుట్ల కథ కంచికే..!**

మంచిర్యాల, ఫిబ్రవరి 21: అనధి కారులే అవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ హామీని ఎట్టకేలకు నిలబె ట్టుకుంది. పూర్తిగా కొత్త వెంచర్లకు కాకపోయినా, 2020 చట్టం ప్రకారం నిబంధనలను అనుసరించి ఏర్పాటు చేసిన వెంచర్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చే సేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఈ నెల 20న జీవో నెంబరు 28ని సీఎస్ శాంతికుమారి వి డుదల చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో ఆనందం వెల్లివిరుస్తుండగా, నాలుగేళ్ల తమ నిరీక్షణకు ఫలితం లభించిందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని ము న్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల్లో అక్రమ లే అవు ట్లు, రిజిస్ట్రేషన్లు లేని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు 2020 సెప్టెంబర్ 1న బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో విడు దల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 26 ఆగస్టు 2020 లోపు సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన లే అవుట్ యజమానులు, ప్లాటు ఓనర్లకు ఎల్ఆర్ఎస్‌కు అవకాశం కల్పించినట్లు ప్రకటించింది. అందులోని లే అవుట్ నిబంధనలను సవరిస్తూ తా జాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**పది శాతం ప్లాట్లు విక్రయిస్తేనే...**

రేవంత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకా రం 2020 ఆగస్టు 26కు ముందు వెంచర్ ఏర్పాటు చేసిన యజమాని అందులో కనీసం 10 శాతం ప్లాట్ల ను రిజిష్టర్డ్ సేల్‌డీడ్ ద్వారా విక్రయించి ఉంటేనే ప్ర స్తుత నిబంధన వర్తిస్తుంది. ఆ ప్రకారం సదరు వెం చర్‌లలోని మిగతా 90శాతం ప్లాట్లను కూడా రిజి స్ట్రేషన్‌కు అనుమతిస్తారు. తద్వారా 2020కి ముందు ఏర్పాటు చేసిన వెంచర్‌లోని మొత్తం ప్లాట్లను విక్ర యించే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది.

# అన్ని దారులు ప్రయాగ్ రాజ్ వైపే

అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర



బాసర నుండి పెద్ద సంఖ్యలో బయలుదేరుతున్న గ్రామ ప్రజలు..బాసర,ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్,కుంభమేళ,వారణాసి,అయోధ్య, తీర్థయాత్ర నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకుల చేత వాహనానికి ప్రత్యేక పూజలు చేసుకొని అమ్మవారి దర్శనానంతరం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ కుంభమేళకు బయలుదేరి వెళుతున్నారు. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళ గంగా,జమున,సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి వారణాసిలోని కాశి విశ్వేశ్వరుడిని,అయోధ్యలోని బాల రాముడిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు

# ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించాలి.

## -టిజిసిఎబి వైస్ చైర్మన్, ఎఫ్డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య.

## -తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం రూ.8,66,604/- పన్ను చెల్లింపు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం తమకు చెందిన 10 ఆస్తులకు సంబంధించి మున్సిపల్ పన్ను రూ. 8,66,604/- చెక్కు రూపంలో మున్సిపాలిటీ అధికారులకు అందజేసింది. ఈ చెక్కును టిజిసిఎబి వైస్ చైర్మన్, ఎఫ్డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మున్సిపల్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించాలి అని సూచించారు. పన్నుల ద్వారా దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సహకార సంఘం సెక్రటరీ వై.రాందాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను సన్మానించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు

అక్షర విజేత పటాన్చెరువు



అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను సన్మానించిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు.శుక్రవారం నాడు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని తెల్లాపూర్, అమీన్ పూర్,బొల్లారం తాజా మాజీ పాలకవర్గాలని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు సహకారంతో ఐదు సంవత్సరాలు అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కొనసాగుతూ ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయడం జరిగిందని దానికి పూర్తిస్థాయిలో సహకరించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



# తోటి పాత్రికేయ మిత్రునికి ఆర్థిక సహాయం

అక్షర విజేత: మిడ్జిల్.

మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన సూర్య వెలుగు దినపత్రిక పాత్రికేయుడు చెన్నకేశవులు తండ్రి పాపయ్య గురువారం రాత్రి మృతి చెందాడు విషయం తెలుసుకున్న టీయూడబ్లుజే ఐజేయూ పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో చెన్నకేశవులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 13 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మేడిపల్లి బాల్ రెడ్డి, టీయూడబ్లుజే ఐజేయూ జిల్లా కోశాధికారి, మిడ్జిల్ మండల అధ్యక్షుడు ఎన్నాం మహేష్ కుమార్, పాత్రికేయులు రాఘవేందర్ రెడ్డి, శ్యాముల్ సుందర్ చారి, బరిగెల శ్రీనివాసులు, రాజేష్, నిస్సార్, మారేపల్లి శ్రీనివాసులు, సత్యనారాయణ గౌడ్, మల్లేష్, అశోక్, ఎల్మశెట్టి శ్రీనివాసులు, బాల నారాయణ, నిరంజన్, శ్రీను నాయక్, నందం, రమేష్, రవి, పరంజ్యోతి, భీంరాజ్, విజయ్ లతో పాటు తదితరులున్నారు.

# కృష్ణ నీళ్లు ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -కె ఆర్ ఎం బి కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు

## -తెలంగాణను ఎడారిగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది

## -మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట జిల్లా నుంచి జల పోరాటం మొదలవుతుంది

## -మాజీ రాజ్యసభ సభ్యులు బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కృష్ణానది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్నా అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ కు వెయ్యి టీఎంసీల నీరు వస్తే అందులో 60% ఆంధ్ర, 40% తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు. వాళ్లకు రావాల్సిన నీటినే కాకుండా ఇంకా అక్రమంగా నీటిని తరలిస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి లు నోరు మెదపకపోవడం మన దౌర్భాగ్యమన్నారు. మా నాయకులు హరీష్ రావు కృష్ణా జలాలను అక్రమంగా వాడుకుంటున్నారని కేఆర్ఎంబి వద్ద ధర్నా చేస్తామని, ఢిల్లీకి వెళ్తామని హెచ్చరించిన తర్వాత కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కృష్ణ నదిపై తుంగభద్ర, నావలి రెండు చెక్ డ్యాములు తయారు చేసేందుకు ఆంధ్ర తిరుగుతున్నా ఆ ప్రాజెక్టులు కట్టవద్దని కె ఆర్ ఎం బి కి పోయి చెప్పిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న, కేంద్ర మంత్రులుగా బండి సంజయ్ కిషన్ రెడ్డిలు ఉన్న ఈ విషయమై స్పందించలేదని తెలంగాణ వాటా ప్రకారం కృష్ణా జలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడాదికి రెండుసార్లు నీళ్లు ఇచ్చామని, లిఫ్టుల ద్వారా లక్ష ఎకరాలకు, నాగార్జునసాగర్ ద్వారా 4:30 లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని భవిష్యత్తులో సూర్యాపేట నల్లగొండ హైదరాబాద్ మహబూబ్నగర్ జిల్లాల ప్రజలు తాగునీటికీ కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నాగార్జునసాగర్ వద్ద కేంద్ర బలగాలను తొలగించాలని శ్రీశైలం వద్ద ఆంధ్ర బలగాలు ఉంటే నాగార్జునసాగర్ వద్ద కేంద్ర బలగాలను ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు సన్నాయి నొక్కులకు మాయమాటలకు రేవంత్ రెడ్డి లొంగిపోయి తెలంగాణను ఎడారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట జిల్లా నుంచి జల పోరాటం మొదలవుతుందన్నారుకృష్ణాజిల్లాల అక్రమ తరలింపు పై ఢిల్లీకి వెళ్లి కేఆర్ఎంబిని ప్రశ్నించేందుకు మేము వస్తామని మీరు వస్తె కలసి పోరాడుదామన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆంధ్రకు పోయే నీటిని ఆపాలన్నారు. ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఆరేండ్లు నీళ్లు ఇచ్చామని ప్రస్తుతం నీళ్లు ఇవ్వకపోవడంతో తుంగతుర్తి సూర్యాపేట మునగాల లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కృష్ణ జలాలు ఆంధ్రకు అక్రమ తరలింపును అడ్డుకోవడం తో పాటు రైతుల పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.



# పెద్దగట్టు హుండీ ఆదాయం రూ. 31,29,686/-









అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట పెద్దగట్టు: తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో గత ఐదు రోజులుగా జరిగిన జాతరలో భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను అధికారులు గురువారం ఉదయం 10 గంటలకు చివ్వేంల మండలం తహసిల్దార్ సిహెచ్. క్రిష్ణయ్య, పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య, వైస్ చైర్మన్ నరేష్ యాదవ్ ధర్మకర్తల మండలి. నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకురాలు బి. సుమతి సమక్షంలో లెక్కించారు. కేవలం నగదు రూపంలో గత జాతరకు 25,71 ,294/%-% రాగా, 2025 ఈ సంవత్సరం జాతరకు %=о%: 31,29,686/- వచ్చినవి. గత జాతర కంటే ఈసంవత్సరం 5,58,3921-ఎక్కువగా వచ్చింది, నగదు తో పాటు మిశ్రమవెండి, 425 గ్రాములు వచ్చినట్లు పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే. కుశలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల మధ్య వారధిగా వార్తలు సేకరించే

## -విలేఖరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిలు

## -తన పనితీరును ప్రశ్నించడం పాపమా.?

## -సిబ్బందితో కలిసి వేధింపులు

అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం,చెన్నారం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో కలిసి తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఓ విలేఖరి ఆవేదన వ్యక్తం చేశాడు.నిత్యం ప్రజల సమస్యలను అధికారుల మరియు రాజకీయ నాయకుల దృష్టికి చేరవేస్తూ నిత్యం కలంతో తన గళాన్ని వినిపిస్తున్న సదరు జర్నలిస్ట్ పై ప్రశ్నించినందుకు కక్షను పెంచుకున్న కార్యదర్శి ప్రత్యక్షంగా వేధింపులకు దిగాడు.

### అసలేం జరిగింది?

గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలో ఓ మహిళ ఉద్యోగాన్ని నిర్వహిస్తుంది. సదరు మహిళకు అండగా పంచాయతీ సిబ్బందిలో ఒకరు కీలకం గా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నర్సరీలో పని చేస్తున్న మహిళకు అండగా గ్రామపంచాయతీ సిబ్బంది 2019 నుండి గ్రామానికి చెందిన ఎవరో ఒకరి పేరు మీద వందరోజుల పని చేస్తున్నట్లుగా చిత్రీకరించి ప్రతినెల 6 వేల రూపాయలు సదరు మహిళకు అందజేస్తున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామపంచాయతీ సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించిన విలేఖరికి చేదు అనుభవం ఎదురయింది.లి

### ప్రశ్నించడం పాపమా?లి

గత 15 సంవత్సరాల క్రితం చెన్నారం గ్రామంలో ఓ విలేఖరి ఓ ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసాడు. ఆ స్థలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం గేదెల షెడ్డు ఏర్పాటు నిమిత్తమై నిర్మాణాన్ని చేపట్టగా తనకి ఎటువంటి సంబంధం లేని గ్రామ పంచాయతీ కార్యదర్శి కక్షపూరితంగా తన సిబ్బంది వొచ్చి ఇక్కడ గేదెల షెడ్డు నిర్వహించడానికి గ్రామపంచాయతీ అనుమతి లేదు. ఈ భూమిని ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం నర్సరీగా నిర్ధారణ చేసిందని ఎటువంటి ఆధారాలు లేకుండా రాతపూర్వకంగా కానీ, డాక్యుమెంట్ల పరంగా కానీ ఎటువంటి ఆధారాలు లేని ఓ మాటకు తెరలేపి గేదెల షెడ్డును నిర్మిస్తున్నావు దానిని కూల్చి వేస్తానంటూ ఉద్దేశపూర్వకంగా బెదిరింపులకు పాల్పడ్డాడు.



### సామాన్యుల పైనేనా కార్యదర్శి జులుం

ఇదిలా ఉండగా గ్రామంలో ఓ రాజకీయ నాయకుడికి చెందిన ఇంటి స్థలాన్ని ప్రభుత్వం పల్లె ప్రకృతి వనానికి వినియోగించగా... ఆనాడు ఆ రాజకీయ నాయకుడు ప్రతిఘటించి గ్రామ సెక్రెటరీ పై వాగ్వాదానికి దిగిన విషయం గ్రామ ప్రజలందరికీ తెలిసినదే.గ్రామ పంచాయతీ స్వాధీనం చేసుకున్న అట్టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన రాళ్లను, కంచెను సైతం తొలిగించిన సదరు రాజకీయ నాయకుడి నుండి ప్లాటు ను స్వాధీనం చేసుకొని రక్షణ కంచెను ఏర్పాటు చేసే ధైర్యం లేని పంచాయతీ సెక్రెటరీ సామాన్యుడైన విలేకరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రశ్నించినందుకే ఇంతటి ఘోరానికి అధికారి పాల్పడితే ఇక జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకమే అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ఆధారాలు చూపకుండా విలేకరి స్థలంపై కన్నేసిన సదరు అధికారి గ్రామ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం...




అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డా.కె.పృథు మాట్లాడుతూ.. మాతృభాష ఉనికిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి జి. కోటయ్య, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎం. ప్రభాకర్, పరీక్ష విభాగాధిపతి సీహెచ్ లింగమయ్య ఉన్నారు.దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డా.కె.పృథు మాట్లాడుతూ.. మాతృభాష ఉనికిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి జి. కోటయ్య, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎం. ప్రభాకర్, పరీక్ష విభాగాధిపతి సీహెచ్ లింగమయ్య ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు క్లాస్మేట్ క్లబ్ సభ్యులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధన్ చారి మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు వారి అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పరీక్ష ప్యాడ్స్ ఉచితంగా పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు వరప్రసాద్, ఉపాధ్యాయులు జితేందర్ గౌడ్, మధుసూదన్, కళావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల గురించి ఎమ్మెల్యేకు వినతి.

### -సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆదిభట్ల మున్సిపాలిటీ చింతపల్లి గూడ, రాందాస్ పల్లి గ్రామాల ప్రజలు శుక్రవారం ఉదయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని అతని నివాసంలో కలిసి రాందాస్ పల్లి 3 వార్డ్, అనుబంధ గ్రామము చింతపల్లి గూడ గ్రామాలలో ఉన్న సమస్యలను మంచి నీటి సమస్య, వాటర్ ఫిల్టర్, అండర్ డ్రైనేజీ సమస్యలు, చింతపల్లిగూడ బస్ స్టాప్ గురించి, ప్రభుత్వ పథకాలు గురించి ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సమస్యలను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే దృష్టికి చింతపల్లిగూడ, రాందాస్ పల్లి గ్రామాల ప్రజలు తీసుకెళడం జరిగినది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అని హామీ ఇవ్వడం జరిగినది. గతములో చింతపల్లిగూడ నుండి వయా రాందాస్ పల్లి నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు పనులు రేపు ఉదయం చింతపల్లి గూడ చౌరస్తాలో రోడ్డు శంకుస్థాపన చేస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమములో పిఏసీఎస్ డైరెక్టర్ గుర్రం సుధాకర్ రెడ్డి, రాష్ట నాయకులు ఉక్కుల అశోక్, జోగు శేఖర్, చెరుకూరి భిక్షపతి, జోగు నర్సింహ, వాడల రాజు, ఉడుతల రవి, శేరి రమేష్, సొప్పరి నర్సింహ, వంగూరి రాములు, బుద్ధుల స్వామి, తోకటి కిరణ్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాసవి మాత ఆలయంలో కుంకుమార్చన

అక్షర విజేత దేవరకద్ర

దేవరకద్ర పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ వాసవి మాత ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు అలంకరణ వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని భజనలు చేస్తూ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.



# అంబులెన్స్ జాడేది.. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉంది..చూసుకో..!!





### -సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ లేదనే మాట వినిపియ్యదు..!!

### -రోగుల అవస్థలు తీర్చిన...కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు..!!

### -వారం రోజుల్లోనే అంబులెన్స్ ఏర్పాటు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు..!!

అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి సామాజిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. గత ప్రభుత్వంలో ఉన్నటువంటి కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల దృష్టికి మండల ప్రజలు ఎన్నిసార్లు తీసుకుపోయిన మాటలు చెబుతూ 5 సం"లు కాలం గడిపారని ప్రజల నోట వినిపిస్తూ వచ్చింది. గత ఐదు సంవత్సరాల నుండి అంబులెన్స్ సౌకర్యం లేక మండల ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతూ వచ్చారు. అత్యవసర సమయంలో జిల్లా కేంద్రం నుండి అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో అనుకోని సంఘటనలో ప్రమాదాలు జరిగితే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ప్రైవేట్ వాహనాలను ఆశ్రమించి ఆరోగ్యపరంగా,ఆర్థికపరంగా నష్టపోతున్నారు. కాబట్టి వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు




గోదల బీరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి,ముదిగొండ గోపి, కావలి మహేష్,ముంత రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వారం రోజుల క్రితం మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయానికి వెళ్లి గత ప్రభుత్వంలో మాటలు చెబుతూ అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయక.. మండల కేంద్రంలో అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతూ ఎంతోమంది నిరుపేద ప్రజలు ప్రాణాలు కోల్పోయారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు...వెంటనే వీపనగండ్ల మండల కేంద్రానికి 108 అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలి... గత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు.. పట్టించుకోలేదు... కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా ప్రయత్నించండి అని గ్రామ ప్రజలు చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వాగ్దివాదం...చేసి 108 అంబులెన్స్ ను సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగింది. వచ్చిన అంబులెన్స్ ను ఇచ్చింది నువ్వే...తెచ్చింది నువ్వే...అని మీ చేతుల మీదనే ప్రారంభం చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదనే కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టు పట్టి ప్రారంభం చేయించారు.గత వారం రోజుల క్రితం మంత్రి ఇచ్చిన మాటకు నిలబడి సామాజిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు.

# వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

### -మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు

### -జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర

### - వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### - తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



అక్షర విజేత ఖమ్మం:ః

ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి :**

వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 64 సంవత్సరాల వయోవృద్ధురాలకు విజయవంతమైన అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స

### -యశోద హాస్పిటల్ బృందరోమాజిగూడ,హైదరాబాద్

అక్షర విజేత ఖమ్మం టౌన్ :

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ , డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు . 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది . అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడా మని పేర్కొన్నారు . గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , వైద్యం నిమిత్తం హైదరాబాద్ , చైన్నై , విజయవాడ , బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని .. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ.. ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నాను తెలిపారు .గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని , కరోనరీ యాంజియోగ్రామ్ , యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో




ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ , రోటాబ్లేషన్ , ఇంట్రావెస్క్యూలార్ లిత్రెప్సి వంటి పద్దతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు . వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి , లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి . పేస్ మేకర్ , ఏఐసిడి ఇంప్లాంట్స్ , సిఆర్టి%-%డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు . రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు . ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు .

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి.





**-పిఓ, ఎపిఓ ,ఓపిఒ , యమ్ఒ లకు ఎమ్మెల్సీ ఓటింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహణ .**
**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ప్రకారం ఈసిఐ వారి వైలెట్ స్కెచ్ పెన్నుతో మాత్రమే 1,2,3....నెంబర్లు/రోమన్ అంకెలు రాయాలి**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్లిలి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శు క్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో పిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ,ఓపిఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని విధుల పట్ల ఎవరు అలసత్వం వహించరాదు అని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3.....ఇటీసీ /రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేసిన, పేర్లు రాసిన, తెలుగు ఇంగ్లీష్ అక్షరాలతో రాసిన ఓటు చెల్లదు అని అన్నారు.పిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా,అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్దారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు. సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారానే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ, ఎ పి, ఓ, ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని పి ఓ పోలింగ్ కేంద్రానికి మొత్తం సూపర్ వైజ్ చేయాలని,ఎ పి ఓ మార్కెడ్ కాపీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అందరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అందరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, థర్డ్ జెండర్ లకి అందరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు.ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లైయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపానీయన్ ని అనుమతించి బ్లైయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి , కంపానియన్ కి కుడి చేతి ఎడమ వేలుకు ఇండెలీబుల్ ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు.2వ ఎ పి ఓ బ్యాలెట్ పేపర్ కి ఇంచార్జి గా ఉంటారని ఓటర్ తో కౌంటర్ ఫైల్ మీద సంతకం /వేలు ముద్ర తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ సూచించిన 16 డాక్యుమెంట్ల లో ఏదైనా అనుమతించవచ్చు అని ఓటర్ ఓటర్ కార్డు తెస్తే ఈ పి అని, వేరే గుర్తింపు కార్డు తీసుకవస్తే చివరి 4 నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని, 200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థి ముగ్గురు ఎజెంట్స్ ని నియమించుకోవచు కానీ ఒక్కసారి ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని మరో ఇద్దరు బయట ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 %దీ% ని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8:00 గంటలకి పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4:00 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు మూసివేయకూడదని సాయంత్రం 4:00 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం -16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని,పోలింగ్ కేంద్రం లోకి మొబైల్, ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 24నషిఫాహాస్పిటలలో ఉచిత మేగా మెడికల్ క్యాంపు

అక్షర విజేత ఖమ్మం :

ఈనెల 24వ తేదీన ఎన్ ఎస్ టి రోడ్డు , కృష్ణవేణి మెస్ , భక్త రామదాసు కళాక్షేత్రం దగ్గర గల షిఫా హాస్పిటల్ లో ఉచిత మే గా మెడికల్ క్యాంప్ ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆరిఫ్ , డాక్టర్ అస్మా శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. షిఫా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా మెడికల్ క్యాంప్ తల పెట్టామని పేర్కొన్నారు. ఆర్థో , గైనిక్ , ఎండి.ఫిజీషియన్ ... ఓ పీ , 2,500 విలువగల బి ఎం డి , ఎముకల సాంద్రత పరీక్ష , అర్థో , గైనిక్ , యండి. పిజిషన్ , రక్త పరీక్షలు , ఎక్స్ రే , తో పాటు డాక్టర్ల సూచన మేరకు అన్ని పూర్తిగా ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రస్తుతం తమ ఆసుపత్రిలో ఒక ఓ పీ తో ముగ్గురు డాక్టర్లను సంప్రదించవచ్చని , ఈ చదవకాశం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి వచ్చే మార్చి నెల 31వ తేదీ వరకు ఉంటుందని ప్రకటించారు. కాబట్టి , ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.







# కీ. శే. చిన్నారి చిత్తారు గీతాన్ష్ కు మెతుకు వేయు కార్యక్రమం





**-అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు**

అక్షర విజేత వైరా:

పుచ్చకాయల కృష్ణ మనవడు చి. గీతాన్ష్ ఐదు రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆ చిన్నారికి ఈరోజు మెతుకు వేయు కార్యక్రమం వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తార సింహాద్రి యాదవ్ పాల్గొని చి. గీతాన్ష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చిన్నపసి వయసులోనే కేవలం నాలుగేళ్ల ప్రాయంలో దురదృష్టవశాత్తు నూరేళ్లు నిండటం చాలా దురదృష్టకరమని, కుటుంబం యొక్క బాధ చాలా విషాదకరమని, ఆ లోటును ఎవరు పూడ్చలేరని విచారం వ్యక్తం చేశారు. కల్లాకపటం తెలియని ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు చిట్టెమ్మ, పుచ్చకాయల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పుచ్చకాయల కోటయ్య పురం అంజన్ కుమార్, మూడుముంతల గంగరాజు బండారు ప్రభాకర్ సిరిపరపు ప్రభాకర్, శీలం పుల్లయ్య, సింగం వెంకన్న మరియు యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ.

**-శివ నామ నమ స్వరణంతో మారుమోగిన ఆరుట్ల.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శివ స్వాములు 41 రోజు శివ దీక్షా పూర్తి చేసుకొని శివాలయం ఆవరణలో గురు స్వామి నూకం నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. శివాలయం ఆవరణలో శివ నామ నమ స్వరణంతో మారు మ్రోగింది శివస్వాముల ఆటల పాటలతో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు వెంకట రమణారెడ్డి రెడ్డిని జంగయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పడి పూజ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవరకద్ర జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్.

అక్షర విజేత దేవరకద్ర




దేవరకద్ర, కౌకుంట్ల, మండలాల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్సి ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎల్లా స్వామి, ప్రచార కార్యదర్శి ప్రాణేశ్ చారి, ముఖ్య సలహాదారుడు శ్రీనివాసులు, కోశాధికారి గా ఎండి యాకుబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటు పడతానన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను ,అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చినా, అన్యాయం జరిగిన మనందరం కలిసికట్టుగా పని చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేందర్ గౌడ్, ఎండి షఫీ, రఘువీర్, నరేష్ ,సంతోష్, మల్లేష్ ,ప్రశాంత్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



అక్షర విజేత ఖమ్మం :

శుక్రవారం ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పలు రకాల పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు ఏదైనా అపాయం జరిగితే వారికి లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు పై సరైన అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారు.కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు గురించి చాలా మందికి అవగాహన లేదు.కావున అట్టి కార్మికులకు సరైన అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరికీ లేబర్ ఇన్సూరెన్స్ మరియు లేబర్ కార్డులు ఇప్పించగలరని ఖమ్మం జిల్లా సహాయ కార్మిక కమిషనర్ కి వినతి పత్రం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కల్లెం.శేష్ రెడ్డి, కొక్కు.రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

## టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మద్దతుగా బీజేపీ నేతల ప్రచారం

అక్షర విజేత: చిగురుమామిడి



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో భారతీయ జనతా పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య కోసం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వచించారు మండలంలో ఇందుర్తీ, గాగిరెడ్డిపల్లి, సుందరగిరి,బొమ్మనపల్లి, రెకొండ చిగురుమామిడి గ్రామాల్లో టీచర్ ఓటర్లు ను కలిశారు. ఈ ప్రచార కార్యక్రమం లో హుస్నాబాద్ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ ప్రభారి మరిపెల్లి అంజయ్య యాదవ్. చిగురుమామిడి మండల టీచర్స్ ఎమ్మెల్సీ ఇన్చార్జి అచ్చ రవీందర్,సహా ఇంచార్జిలు పైడిపల్లి శ్రీనివాస్, కంది శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాట సుధారాణి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత పటాన్చెరువు**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, అమీనుపూర్ 15 వార్డు మాజీ కౌన్సిలర్ కాటా సుధారాణి గారి జన్మదినం సందర్భంగా పుర ప్రముఖులు వారి నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి కాటా సుధారాణి గారిని శాలువాతో సత్కరించి పూల బొకేని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్నా, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ బి. సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, లక్ష్మీకాంత్ రావు, ఎల్లయ్య, అమీనుపూర్ శ్రీనివాస్, చంద్ర శేఖర్, ప్రశాంత్ రెడ్డి, జీతప్ప, సతీష్, మస్తాన్ నాయుడు, కృష్ణా యాదవ్, నారాయణ, మల్లా రావు, ఇసుకబాయి గోపాల్ రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమఇసుక డంపుల ను సీజ్ చేసిన అధికారులు.





**అక్షర విజేత కొండపాక**

అక్రమంగా ఇసుక నిలువ చేసిన డంపును సీజ్ చేసిన ఘటన కుకునూరు పల్లి పరిధిలోని మంగోలు గ్రామ శివారులో చోటుచేసుకుంది. కుకునూరు పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగోల్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, అక్రమంగా 200 టన్నుల ఇసుక డంపును ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కుక్కునూరు పల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను స్వాధీనపరుచుకున్నారు. కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా టాస్కోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే 712667445,8712667447,8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఒలంపియాడ్ పోటీల్లో ఎవర్ షైన్ విద్యార్థుల ప్రభంజన

**అక్షర విజేత తిరుమలాయపాలెం**




టిఈఓఎఫ్ ఇండియన్ బ్రిలియంట్ పోటీల్లో తిరుమలాయపాలెం మండలంలోని ఎవర్ షైన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ సంస్థ డైరెక్టర్ అంతోటీ రామక్రిష్ణ తెలిపారు.ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీల్లో రెండు వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ఈ పోటీలలో పాల్గొన్న ఎవర్ షైన్ పాఠశాల విద్యార్థుల్లో మూడో తరగతిలో ఏ.దీక్షిత్ రెడ్డి,ఆరో తరగతిలో పి.అభిషేక్,ఏడవ తరగతిలో ఏ.సహస్ర రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో టాపర్ లుగా నిలిచారని రామకృష్ణ తెలిపారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి మార్చి ఆరున హైదరాబాద్ నగరంలోని నిర్వహించే త్యాగరాజ గానసభలో ప్రతిభావంతులకి బహుమతులు అందజేయడం జరుగుతుందని రామకృష్ణ వెల్లడించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరి కుట్టి చేరియన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## టి.జె.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షుడి గా సర్దార్ హుస్సేన్.

### - హర్షం వ్యక్తం చేసిన ఆళ్లపాడు గ్రామస్తులు.

### -సర్దార్ హుస్సేన్ కు పలువురు నాయకులు అభినందనలు.

**అక్షర విజేత బోనకల్ :**



జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షడిగా మండల పరిధిలోని ఆళ్ల పాడు గ్రామానికి చెందిన షేక్ సర్దార్ హుస్సేన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎనికైనా షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షులుగా ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎల్.సి, ప్రొ? కోదండరామ్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొపగాని శంకర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన వివిధ హొదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆళ్లపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు హుస్సేన్ కు అభినందనలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం







### - హర్షం వ్యక్తం చేసిన బిల్డర్స్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్

**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం మీడియా సమావేశం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు ఖమ్మం రూరల్ లొ సమావేశము జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలు గా రియల్ ఎస్టేట్ కుంటుపడింది బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చాలా ఇబ్బందులకపాలు చేసింది అలాగే నిర్మాణరంగం వారు ఇబ్బందులు పడ్డారు ఇలాంటి సమయం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్న ఎన్నికల ముందు రోజు మాకు మాట ఇచ్చారు ఇచ్చిన మాటకు ఈరోజు రియల్ ఎస్టేట్ కు జీవం పోశారు. అంతమాత్రమే కాదు 25 శాతం రిబేటు తో రెగ్యులర్ చేసుకుంటానికి అవకాశం ఇచ్చారు 2020 ఆగస్టు 28 వరకు రిజిస్ట్రేషన్ అయ్యిన ప్లాట్ లు ఎల్ ఆర్ ఎస్ కింద రెగ్యులర్ చేసుకోమని చెప్పిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం మళ్లీ చేయద్దు అని మెమో రూపేణ ఆపి సుప్రీం కోర్టుకు వెళ్లింది ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసింది ఎల్ఆర్ఎస్ రూపేణా ఆనాటి ప్రభుత్వం 25 లక్షల అప్లికేషన్ ద్వారా నాటి మంత్రి కేటీఆర్ 1200 కోట్లు వసూలు చేశారు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ద్వారా మేము రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే ఒక మెమో విడుదల చేసింది ఆపమని మా బిల్డర్స్ అసోసియేషన్ హైకోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకుంటే వాళ్ళు సుప్రీంకోర్టు కు వెళ్లి ఆపారు మా ఇబ్బందుల ను గుర్తించిన శ్రీమన్నకు ఈ రోజు పాలాభిషేకం చేసాము అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదము లు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ క్రెడాయ్ అద్యక్షులు బండి జయకిశోర్ కలీల్ బాయ్, లక్మణ్ నాయక్ షేక్ ఖాసీం తదితరులు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నుంచి బానోతు సత్యనారాయణ తదితరులు రియల్ ఎస్టేట్ మరియు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు**

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం స్థిర ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, శోభా కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు







### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, యస్పి లు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెజస్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, యస్పి సన్ ప్రిత్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 23 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యస్పి సన్ ప్రిత్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అధనపు కలేక్టర్ పి.రాంబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటను సీసీఐ కొనుగోలు చేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి

### -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

### -జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:.**

ములుగు జిల్లాలోని 2024 25 సంవత్సరంలో పత్తి పంట సుమారు 15000 ఎకరాలలో సాగు అయినది. అధిక వర్షాల వలన ప్రతి పంట ఆలస్యంగా రావడం జరిగింది. కావున ఈ జిల్లాలో ప్రతి పంటను ఫిబ్రవరి నెల ఆఖరి వరకు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా మాట్లాడుతూ, సాంకేతిక కారణాలతో సీసీఐ బంద్ అయింది అని చెప్పి గత వారం రోజులుగా సీసీఐ ని బంద్ చేయడం మూలంగా, రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల మీద ఆధారపడి తక్కువ ధరకే అమ్మడం మూలంగా రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతురనీ అన్నారు. మద్దతుర లేని మూలంగా ములుగు జిల్లా అధికారులు రైతుల కోసం జోక్యం చేసుకొని సీసీఐని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ములుగు జిల్లాలో మిర్చి పంట సుమారు 25వేల ఎకరాలలో సాగైందన్నారు. మిర్చి పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కింటాకు 25 వేల రూపాయల ఇవ్వాలని. రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య, రైతు సంఘం నాయకులు బోడ రమేష్, వట్టం సమ్మయ్య, జేరిపోతుల పైడి, కల్తి రవి తదితరులు పాల్గొన్నారు.



# ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్








**-విద్యార్థులకు స్కాలర్ షిప్ మంజూరు పత్రం అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

దిల్ సుఖ్ నగర్ హైదరాబాద్ కు చెందిన మలబార్ గోల్డ్ డైమండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 76 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 8000 నుంచి రూ. 10,000 వరకు మెరిట్ స్కాలషిప్ లు మంజూరు చేశారు బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో కంట్రోనెంట్ ఎమ్మెల్యే శ్రీ నారాయణ శ్రీ గణేష్ మలబార్ గ్రూప్ చైర్మన్ ఏంపీ అహ్మద్ తదితరులు స్కాల షిప్ పత్రాలు అందజేసినట్లు ప్రిన్సిపల్ పెరుమాల్ల యాదయ్య తెలిపారు స్కాల షిప్ మంజూరు చేయడంలో సహకరించిన మలబార్ గోల్డ్ సభ్యుడు యుగంధర్ కు కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థులు త్వరలో స్కాలర్ షిప్ అందజయనునట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## నిజాన్ని నిర్భయంగా రాసే స్వేచ్ఛ హక్కు ప్రతి పత్రికకు ఉంటుంది.

**-మీడియాలో చిన్న పెద్ద అనే తేడాలు ఉండవు.**

**-అధికార పార్టీ శ్రేణుల అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**-జయశంకర్ జిల్లా టీఎస్ జేయూ డిమాండ్**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని మీడియా స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ అన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కొందరు అధికార పార్టీ నాయకులు మీడియాను చులకనగా చేస్తూ,పత్రికల్లో వివక్ష చూపేలా విమర్శలు చేయడం టీఎస్ జేయు పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామనీ అన్నారు. వార్తలు రాస్తే నిజంకాదని అనిపిస్తే ఖండిచాలే తప్పా, బెదిరింపుల కు గురించేసేలా మాట్లాడవద్దని వెంటనే చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని,పత్రికలలో చిన్న పెద్ద తేడా ఉండదని అన్నారు. మీడియాపై విమర్శలు చేసే ముందు అన్ని ఆలోచించి మాట్లాడాలని స్వార్థ ప్రయోజనాల కోసం మీడియాను విభజించి మాట్లాడటం సరికాదని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి, కోశాధికారి శేఖర్ నాని, జిల్లా సంయుక్త కార్యదర్శి, బొచ్చు భూపాల్,ఈసి మెంబెర్ కె.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం మాజీ ఎంపీ సీతారాంనాయక్.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశానికి ముఖ్య అతిథిలుగా జాతీయ కార్యవర్గ సభ్యులు గరిక పాటి మోహన్ రావు ,మాజీ పార్లమెంటు సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్,వరంగల్ తూర్పు బిజేపీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్ రావు గార్లు హాజరై పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి టి పి యు ఎస్ , బలపరిచిన అభ్యర్థి సరోత్తంరెడ్డి కి ఉపాధ్యాయ లోకం విద్యావంతులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా డి ఎ ల పెండింగులు అనేవి తెలంగాణ రాష్ట్రంలో ఐదుకు పైగా పెండింగ్ చేసిన ఘనత టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ సీఎంలు అని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకునే నాయకులు లేరని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో గెలిచిన ఎమ్మెల్సీలు తమ యొక్క స్వాప్రయోజనాల కోసం గతంలో స్వాతంత్రంగా నిలబడిన అభ్యర్థులు గెలిచిన తర్వాత అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేదన్నారు . భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయుల కు అండగా నిరంతరంగా ఉపాధ్యాయుల సమస్యల గురించి పోట్లాడుతున్నారని అన్నారు. 317 జీవో విషయంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయుల కోసం జైలుకు వెళ్లిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు అధికారంలో ఉన్నా లేకున్నా భారతీయ జనతా పార్టీ ఇటు ప్రజల పక్షాన మరియు ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు ఈరోజు ఒక ప్రభుత్వ పాఠశాలలకు వెలుతే ప్రాథమిక అవసరాల ను కూడా తీర్చలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు అవసరమగు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయని పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా కల్తీ ఆహారాన్ని విద్యార్థులకు ఇస్తూ ఫుడ్ పాయిజన్ అయిన సందర్భాలు నేటికీ చూస్తున్నామని అన్నారు . ఒకసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని అన్నారు రాష్ట్రంలో 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులతో పాటు 18 మందికి పైగా నాయకులు ప్రజాక్షేత్రంలో ఎన్నుకోబడిన వారు ఉపాధ్యాయులకు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్య క్రమంలో ములుగు ఎమ్మెల్యే జిల్లా ప్రభారీ డాక్టర్ విజయచందర్ రెడ్డి, నియోజకవర్గ ప్రభారి వెన్నంపల్లి పాపన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీరా కృష్ణవేణి నాయక్, ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవింద్రాచారి,భర్తాపురం నరేశ్, జిల్లా ఎమ్మెల్సీ ప్రముఖ్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, ఏనుగు రవిందర్ రెడ్డి, సీనియర్ నాయకురాలు గుగులోతు స్వరూప,పండ్ల బుచ్చయ్య, మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, పైడాకుల మల్లేశ్,మార్క సతీష్,తాల్లపల్లి లక్ష్మణ్, వినుకోలు చక్రవర్తి, కౌన్సిల్ మెంబర్ ఇమ్మడి రాకేశ్, రెడ్డి శ్రీనివాస్, వావిలాల జనార్ధన్, మేరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అక్షర విజేత పటాన్చెరువు**

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉక్కుపాదం మోపుతామని అమీన్‌పూర్ డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 993లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఎవ్వరూ చేపట్టిన వదిలిపెట్టబోమన్నారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపట్టి అనవసరంగా నష్టపోవొద్దని సూచించారు. ప్రజలు సైతం అక్రమ నిర్మాణాలు, ఆక్రమణల అంశాలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



## “రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్







**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన ఘట్కేసర్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ మునిసిపల్ లో 95% పూర్తి అయినా కుల గణన సర్వే అన్నారు, ఇంకా 5% కూడా ప్రజలు ఇండ్ల లో లేకపోడవడం వలన అవలేదు అని, అసంపూర్తి సర్వే కాదు పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయి నిర్వహించి క్షేత్ర స్థాయిలో వివరాలను పొందుపరచలని కుల గణన పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఎన్నికలలో పోరాడే రాజకీయ పార్టీ కాదు. రాజ్యాంగంలో పొందుపరచబడిన న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వం యొక్క వాగ్దానం వైపు భారతదేశ ప్రజలందరినీ కలిపే ఉద్యమం కూడా ఇది. భారతదేశం ఈ ప్రయాణంలో పురోగమిస్తున్న కొద్దీ, మన సమాజం మారిపోయింది. సహజంగానే, సమాజం రాజకీయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా మారాయి. ఈ ప్రక్రియలోని ప్రతి అడుగులోనూ, సమాజ అవసరాలను అర్థం చేసుకోవడంలో భారతదేశం గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్ మరియు ఆజాద్ మార్గంలోనే ఉండేలా చూసుకోవడానికి అవసరమైన రాజకీయ పనిని గుర్తించడంలో భారత జాతీయ కాంగ్రెస్ పాత్ర పోషించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ,మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి, యూత్ వైస్ ప్రసిడెంట్ రఫిక్, నాయకులు సిరాజ్ గహహ, కాయుమ్, బాబు , కడపోల్ల రాజు, మేకల సునీల్ కుమార్, ఫాయుమ్ , తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఈ యాసంగి పంటకు సాగునీటిని అందించాలి



**అక్షర విజేత:రఘునాథపల్లి**

రైతులకు గోదావరి నీటిని విడుద ల చేసి యాసంగి పంటకు సాగు నీటిని అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం రెండవ మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ........ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. మేకల గట్టు, ఖిలాషా పురం పటేల్ చెరువులో నీరు లేక, బోర్లలో సైతం నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నా యని వారు తెలిపారు. వెంటనే గోదావరి జలాలు విడుదల చేసి ఖిలాషాపురం పటేల్ చెరువు, మేకల గట్టు చెరువు, ఎర్రగడ్డ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా, మంగళ్ బండ తండలోని చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఇటుకాల హనుమాజీ,రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య,మండల కార్యదర్శిగా సాధన అశోక్ ను ఎన్నుకోగా మొత్తం 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ,సాదం అశోక్, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా పట్టా భూమిని ఆక్రమించేందుకు

# ఫారెస్ట్ వారు ప్రయత్నాలు

**-అన్ని హక్కులు కోర్టు ఆర్డర్లు ఉన్నా మాపై దౌర్జన్యం**

**-తగరం నాగయ్య వారసుల ఆవేదన**



అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఫారెస్ట్ వారు దౌర్జన్యంగా మా పట్టా భూమిని ఆక్రమించాలని చూస్తున్నారంటూ అశ్వారావుపేట మండలం పేరాయిగూడెం గ్రామంకు చెందిన తగరం నాగయ్య కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న 1167 సర్వేనెంబర్ లో మా తాత ముత్తాతల దగ్గర నుండి వారసత్వ ఆస్తిగా సంక్రమించిన మా భూమిని ఫారెస్ట్ వారు కాజేయాలని దురుద్దేశంతో 200 మంది ఫారెస్ట్ అధికారులు మా భూమిలోకి ప్రవేశించి ఇనుప కంచెలు గిన్నెలు తడికలు వ్యాపార సముదాయంలోని వస్తువులన్నీ బలవంతంగా తీసుకెళ్లి ఫారెస్ట్ ఆఫీసులో ఉంచారని, మాకు కోర్టు ఆర్డర్లు జడ్జిమెంట్లు సైతం ఉన్నాయని చెబుతున్నా వాటిని ధిక్కరించి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ ఉన్నతాధికారులు మా భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన వారిపై తగు చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని తగరం నాగయ్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు. శుక్రవారం రింగ్ రోడ్డు సెంటర్లోని 1167 సర్వే నెంబర్ భూమిలో తగరం నాగయ్య కుటుంబ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. మా తాత, తండ్రుల నుంచి ఈ భూమిలో ఉంటూ పట్టాహక్కులు కలిగి ఉండి కోర్టు జడ్జిమెంట్లు సైతం ఉన్నాయని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వారికి ఎటువంటి హక్కులు లేకపోయినా మా భూమిని ఆక్రమించాలని కుట్ర చేస్తున్నారన్నారు. అటవీ శాఖ వారి దగ్గర ఎటువంటి పత్రాలు లేకపోయినా రోడ్డు విస్తరణ పనుల్లో ఫారెస్ట్ చెక్ పోస్ట్ కూల్చేయడంతో ఇప్పుడు మా భూమి లోకి వచ్చి ఇది మా భూమి అని అంటున్నారని, కానీ ఎటువంటి హక్కు పత్రాలు కూడా చూపించడం లేదన్నారు. ఈనెల 18వ తేదీన హైకోర్టు స్టేటస్ కో కూడా ఇచ్చిందని, కానీ అటవీ శాఖ అధికారులు కోర్టులను సైతం లెక్కచేయకుండా సుమారు రెండు వందల మంది మాపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, జిల్లా ఫారెస్ట్ అధికారి సైతం అశ్వారావుపేట వచ్చి స్థానిక అధికారులతో మాపై దౌర్జన్యం చేయిస్తున్నారని తగరం నాగయ్య కుటుంబ సభ్యులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారులు అక్రమంగా మా స్థలంలోకి ప్రవేశించి మా సామాన్లు తరలించకు పోయారని, వెంటనే మా సామాన్లు మాకు అప్పగించాలని వారు ఫారెస్ట్ అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికే 1167 సర్వే నెంబర్లు తగరం నాగయ్య నుండి కొంత భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని, రిజిస్ట్రేషన్లు కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మాకు ఈ భూమి తప్ప ఆధారం లేదని, మేము దళితులం కాబట్టే మా భూమిని ఆక్రమించుకోవాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని, మా భూమి కోసం ఎంతటి పోరాటంకైనా సిద్ధమేనని తగరం నాగయ్య కుటుంబ సభ్యులు తెలిపారు.

## దర్జాగా ఆర్ అండ్ బి రోడ్డు కబ్జాలు

# మూడు పూలు ఆరు కాయలు

**-చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు**



అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని నల్లబాడు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుపై అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. నడిరోడ్డుపై వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని. ఈ అక్రమ నిర్మాణాల వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని. ఇటువంటి అక్రమ నిర్మాణాలను అధికారులు ప్రోత్సహిస్తూ ఎటువంటి చర్యలు తీసుకుపోగా ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించి రోడ్డు పక్కనే షెడ్లు వేస్తున్నారని వీటివలన డైలీ నడిచే వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఎటువంటి ప్రమాదం లేకుండా చూడాలని అధికారులను వేడుకుంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఆర్ అండ్ బి స్థలంలో కబ్జాదారులు దర్జాగా ఎక్కడపడితే అక్కడ కబ్జా చేయడం బెస్మిట్ నిర్మించడం తర్వాత ఇల్లు కట్టడం యధావిధిగా.జరుగుతూనే ఉంది.

నియంత్రణ చేయాల్సిన యంత్రాంగం చేతులెత్తేయడం కబ్జాదారులహవా. కొనసాగుతూనే ఉంది.కాసుల మోజులో కట్టడి చేయలేనిఅధికారులు. కేసులు లేవని కబ్జాదారులు మూడు పువ్వులు. ఆరుకాయలుగా చెలరేగిపోతున్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ఆర్ అండ్ బి. అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని. ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో -4 క్రికెట్ ప్రారంభం



అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూర్

ఈ -4 సిజన్ ను మాజీ జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి ప్రారంభించి, బికేఆర్ సేవలు మక్తల్ నియోజకవర్గంలో ఎనలేనివి అని మాట్లాడుతూ..యువత క్రీడలో పాల్గొని రాష్ట్ర స్థాయి,దేశ స్థాయి,అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా స్ఫూర్తి పొందాలని టోర్నమెంట్ ను ప్రారంభించి బ్యాటింగ్ ఆడి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోవిందప్ప,యువనాయకులు లింగం మరియు %దీంజూ% నాయకులు కొక్కు గౌతమ్ తదితరులు పాల్గొన్నారని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు స్టీవెన్, రాజ్ కుమార్ తెలిపారు..

# వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి





**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఏపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు .అలాగే స్టాట్యూరీ నాన్ స్టాచ్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

# ప్రజలకి రానున్న వేసవి కాలంలో







**-త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకొని నీటిసరపరా సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ,మిషన్ భగీరథ (గ్రిడ్),ఇంట్రా , పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ అధికారులు మరియు 48 వార్డు ల నీటిసరఫరా లైన్ మెన్ లతో రివ్యూ సమావేశం నిర్వహించి పట్టణంలో గ్లాస్సార్ ,ఏళ్ళుర్ ట్యాన్క్ ల వారీగా జరుగు చున్న పంపింగ్ వివరాలను రా వాటర్ పంపింగ్ వివరాలను వార్డుల వారీగా వున్న నీటిసమస్యలను లైన్ మెన్ లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లైన్ మెన్లు తమవార్డ్ లలో వున్న నీటి సమస్యలు జంక్షన్లు కలిపి నీరు ప్రెషర్ ఇవ్వాలి అని,పాత పైపు లైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలి అని, లీకేజీలు రిపేరు చేయించాలి అని విలీన గ్రామాలలో మిషన్ భగీరథ నీరు సరపరా చేయు ప్రాంతాలలో గ్రిడ్ వారు నిర్మాణం చేసిన వాటర్ ట్యాన్కు నిరుపయోగంగా వున్నాయి అని లోప్రెషర్ వల్ల నీరు ట్యాన్క్ లకు ఎక్కడం లేదని తెలిపారు.. పట్టణంలో ప్రజలు తమ ఇండ్లలో నల్లాలకు నేరుగామోటార్లు పెట్టటం వల్ల కొన్ని గృహాలకు నీరు సరఫరా కావడం లేదని తెలిపారు..అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ , మున్సిపల్ ఇంజనీర్లు కో ఆర్డినేషన్ తో 20 రోజులలో లోగా ప్రాబ్లమ్స్ క్లియర్ చేయాలి, జంక్షన్లు కలపాలిఅని అధికారులని ఆదేశించారు.ప్రతి 15 రోజులకొక సారి వాటర్ టెస్టింగ్ చేయించి రిపోర్ట్ సమర్పించాలి అన్నారు,త్రాగునీటి సరఫరాలో మురుగు నీరు కలవకుండా చూడాలి అని మరియు వాటర్ ట్యాన్క్ లను శుభ్రపరచాలి అని అన్నారు.వాటర్ లైన్ మెన్ లు డ్రెస్ కోడ్,అమలు చేయాలి అన్నారు..ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ,పబ్లిక్ హెల్త్ ఇఇ గిలకత్తుల సత్యనారాయణ,ఇంట్రా ఇఇ కరుణాకర్ రెడ్డి,గ్రిడ్ ఇఇ శ్రీనివాసరావు, మున్సిపల్ ఇఇ యం.కిరణ్ ,డి.ఈ లు సత్యారావు,ఎ.ఇ లు తిరుమలయ్య ,నరేందర్,రాజిరెడ్డి,ఆర్వో కళ్యాణి ,యండి .గౌసుద్దీన్ ,ఎస్ .ఎస్ .ఆర్ ప్రసాద్ ,సయ్యద్ సమ్మి, వేణు తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం





అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

